బతుకమ్మ సంబురాలు షురూ..

- పాఠశాలల్లో ముందస్తు వేడుకలు
- ఆకట్టుకున్న విద్యార్థినులు, టీచర్ల నృత్యాలు

మంచిర్యాల అర్బన్ : ట్రినిటీ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

మిమ్స్ పాఠశాలలో..

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 12 : మంచిర్యాల పట్టణం లోని ట్రినిటీ పాఠశాలలో గురువారం ముందస్తు బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ వేడుక లను పాఠశాల కరస్పాండెంట్ సుమనా జాన్ బతుకమ్మ ఆడి ప్రారంభించగా పాఠశాల విద్యార్థినులు, ఉపాధ్యాయురాళ్లు, పిల్లల తల్లులు ఈ బతుకమ్మ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొ న్నారు. బతుకమ్మ పాటలు, ఆటలు అందరినీ అలరించాయి.

మిమ్స్ పాఠశాలలో..

జిల్లా కేంద్రంలోని మిమ్స్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, ఉపాధ్యా యులు బతుకమ్మ ఆడి పాడారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేటలో..

లక్షెట్టిపేట, అక్టోబర్ 12: పట్టణంలో ట్రినిటీ, కృష్ణవేణి పాఠ శాలల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఆయా పాఠశా లల ప్రిన్సిపాళ్లు జోసెఫ్, చిందం చంద్రశేఖర్, పేరెంట్ కమిటీ చైర్మన్లు, డైరెక్టర్లు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో విద్యార్థినులు, అధ్యాపకురాళ్లు, ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజా, వైస్ ప్రిన్సిపాల్ గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట : ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో..

లక్షెట్టిపేట : కృష్ణవేణి పాఠశాలలో..

ఘనంగా 'మిమ్స్' ఫ్రెషర్స్ డే

నృత్యం చేస్తున్న విద్యార్థులు

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 12 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఉపేందర్ రెడ్డి, కరస్పాండెంట్ శ్రీనివాస రాజు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీధర్ రావు, కోశాధికారి విజయ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

జన్నారం, అక్టోబర్ 12 : మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్, ఆదిలాబాద్ ఎస్‌బీఐ ఆధ్వర్యంలో రైతులకు ఆర్థిక అక్షరాస్యతపై ఏఎంఎస్ మేనేజర్ ఫణిందర్‌రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో టీజీబీ బ్యాంక్ మేనేజర్ రమణ, చైతన్య, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, అవి నాష్, రైతులు పాల్గొన్నారు.

వాలీబాల్ క్రీడాకారుల ఎంపిక

ఎంపికైన క్రీడాకారులతో ఉపాధ్యాయులు

చెన్నూర్ , అక్టోబర్ 12: చెన్నూర్ హైస్కూల్ గ్రౌండ్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరే షన్ మంచిర్యాల జిల్లా వాలీబాల్ అండర్ 14-17 బాల బాలికల సెలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో కొమ్మెర రాధాకృష్ణ మూర్తి, ఆర్గ నైజర్ పీడీ ఫణిరాజా, కన్వీనర్‌గా ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ హమీద్, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

లక్షెట్టిపేట, అక్టోబర్ 12: పట్టణం లోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలకు చెందిన విద్యార్థులు శివ, అజయ్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సి పాల్ గౌతం రెడ్డి తెలిపారు. కుమ్రభీం ఆసిఫాబాద్ జిల్లాలో గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరే షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో విద్యార్థులు అత్యు త్తమ ప్రతిభ చూపినట్లు తెలిపారు. ఈ నెల 17 నుంచి మూడు రోజుల పాటు సంగారెడ్డి జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపాల్, పీడీ రాజేశ్, పాఠశాల సిబ్బంది అభినందించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డా. సీహెచ్ నర్సయ్య

మంచిర్యాల ఏసీసీ, అక్టోబర్ 12 : ప్రపంచ దృష్టి దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యంలో పట్టణంలోని సున్నంబ ట్టివాడ లయన్స్ భవన్ ప్రాంగణంలో గురువారం ఉచిత నేత్ర చికిత్స శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ వైద్యుడు సీనియర్ లయన్ మెంబర్ డా. సీహెచ్ నర్సయ్య శిబిరాన్ని ప్రారంభించారు. ప్ర భుత్వ దవాఖాన కంటి వైద్యుడు శంకర్, బెల్లంపల్లి లయన్స్ ఐ హాస్పిటల్ సీనియర్ టెక్నికల్ పర్సన్ నితీశ్ పాల్గొని 150 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కంటి శాస్త్ర చికిత్స అవసరమున్న 30 మందికి బెల్లంపల్లి లయన్స్ ఐ హాస్పిటల్లో ఆదివారం రోజు ఉచితంగా కంటి శాస్త్ర చికిత్స నిర్వహిస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320 జీ ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎన్.వెంక టేశ్వరరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఏ బాలాజీ, కార్యదర్శి వెంకటేశ్వర్లు, ప్రోగ్రాం చైర్ పర్సన్ వీ మ ధుసూదన్ రెడ్డి, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ గుండా శ్రీని వాస్, కే సుగుణాకర్ రెడ్డి, డేగ బాబు, సీనియర్ స భ్యులు జీ శ్యామ్ సుందర్ రావు, కే భాస్కర్ రెడ్డి, గోలి రాము, దామోదర్ తదితరులున్నారు.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌కు సన్మానం

హరికృష్ణను సన్మానిస్తున్న కార్మికులు

మంచిర్యాలటౌన్, అక్టోబర్ 12: మంచిర్యాల పట్టణ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన ఐదోవార్డు కౌన్సిలర్ సుదమల్ల హరికృష్ణను జిల్లా మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయ కులు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందించి సన్మానించారు. గురు వారం హరికృష్ణ నివాసానికి చేరుకున్న మున్సిపల్ కార్మికులు తమ యూనియన్ గౌరవాధ్యక్షుడికి బీఆర్ఎస్ పట్టణ కమిటీలో కీలక బాధ్య తలు అప్పగించడం చాలా సంతోషంగా ఉందని, ఎన్నికల సమ యంలో ఈ నియామకం పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు మాడుగుల నవీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ కోకిల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా బోర్డు సభ్యుడిగా చంద్రమోహన్ గౌడ్

చంద్రమోహన్ గౌడ్

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 12 : పుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర సభ్యుడిగా జిల్లా కేంద్రానికి చెందిన ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్, బాస్కెట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్‌ను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.. హైదరాబాద్‌లోని ఎఫ్‌సీఐ ప్రాంతీయ కార్యాలయంలో జనరల్ మేనేజర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ నామినేటెడ్ పదవిలో రెండేండ్ల పాటు కొనసాగనున్నట్లు ఆయన తెలిపారు.

స్టేట్ టీం కోచ్‌గా జిల్లా వాసి

గడప రాజేశ్

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 12 : వరంగల్‌లో ఈ నెల 15, 16, 17 తేదీల్లో జరిగే సౌత్ జోన్ నేషనల్ అథ్లెటిక్స్‌లో పాల్గొనే తెలంగాణ స్టేట్ టీమ్‌కు కోచ్‌గా జిల్లా కేంద్రానికి చెందిన గడప రాజేశ్‌ను నియమిస్తూ స్టేట్ అథ్లెటిక్ సెక్రటరీ సారంగపాణి ఉత్తర్వులు జారీ చేశారు. రాజేశ్ ప్రస్తుతం జింఖానా(సికింద్రాబాద్) గ్రౌండ్‌లో అథ్లెటిక్ కోచ్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

విద్యార్థులను ప్రోత్సహించాలి

లక్షెట్టిపేట, అక్టోబర్ 12: చదువుపై శ్రద్ధ చూపే విధంగా విద్యార్థులను ప్రోత్సహించాలని లక్షెట్టిపేట సీఐ కృష్ణ అన్నారు. బ్రిలియంట్ మోడల్ స్కూల్ యాజమాన్యం గురువారం స్థానిక గురునానక్ గార్డెన్స్‌లో నిర్వ హించిన మదర్స్ మీట్ కార్యక్రమంలో సీఐ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థుల ఎదుగు దల, చదువు విషయంలో తల్లుల పాత్ర కీలకమైనదన్నారు. అనంతరం బతుకమ్మ వేడుకలను వీక్షించారు. అనంతరం మెరిట్ విద్యార్థులకు సర్టి ఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మణ్, పాఠశాల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ, ప్రిన్సిపాల్ సౌజన్య, ఇన్‌చార్జి ఉమా దేవితో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు.

కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ కృష్ణ

లక్షెట్టిపేట, అక్టోబర్ 12: ఎన్ని కల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని లక్షెట్టిపేట సీఐ కృష్ణ గ్రామస్తులను హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆయన గురువారం సాయంత్రం మండలంలోని కొత్త కొమ్ముగూడెం గ్రామంలో వివిధ పార్టీలు, సంఘాల నాయకులతో పాటు గ్రామస్తు లకు ఎన్నికల కోడ్‌పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల కోడ్‌కు లోబడి ఉండాలని నిబంధలు పాటించాలని, ఉల్లంఘిస్తే చట్టప రమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం పోలింగ్ కేంద్రా లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంట ఎస్ఐ లక్ష్మణ్, ఏఎ స్ఐ రాజయ్య, హెచ్‌సీ సుభాష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.